www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
04 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## ప్రేమోన్మాది శివకుమార్‌ను ఎన్ కౌంటర్ చేయాలి



హైదరాబాద్ నగరంలోని ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలానికి చెందిన సంఘవి, ఆమె తమ్ముడు పృధ్వి గౌడ్ లపై రామంతపూర్‌కు చెందిన ప్రేమోన్మాది శివకుమార్ ఆదివారం అత్యంత పాశవికంగా కత్తితో దాడి చేసి పృథ్వీ గౌడ్ ను చంపడం హేయకరమైన చర్య అని వెంటనే ప్రేమోన్మాది శివకుమార్ ను ఎన్కౌంటర్ చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

..మిగతా | 2 | లో



## 'కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం'

కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేతరి దర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

2




## సొంత నిధులతో ...

పటాన్ చెరు-విశాలభారతి : పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భవాని మాత దేవాలయాలను సొంత నిధులతో నిర్మాణం చేపడుతూ తన దైవభక్తిని చాటుకుంటున్నారు

3



## పేదల భూముల్లో పాగా వేయాలని కుట్ర

ఉప్పరపల్లి గ్రామంలో గ్రామస్తులకు కేటాయించిన పట్టాలను గ్రామస్తులకు కాకుండా బయట వ్యక్తులు వచ్చి ఇక్కడ గుడిసెలు వేస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎందుకు అడ్డుకుంటలేరని గ్రామస్తులు ప్రశ్నించారు.

4



# అధికారుల నిర్లక్ష్యం... రైతుల పాలిట శాపం

## వరద నీటితో మునిగిన పంట పొలాలు

**షాద్ నగర్-విశాలభారతి:**
అధికారుల నిర్లక్ష్యం ఆ గ్రామ రైతుల పాలిట శాపంగా మారింది. అధికారులు రోడ్డు వేసే సమయంలో అవసరం ఉన్న ప్రదేశంలో కల్వర్టుల సామర్థ్యం పెంచకపోవడంతో వరద నీరు వెళ్లే దారి లేక పంట పొలాలు మునిగి పోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండల పరిధిలోని భోదునంపల్లి గేటు సమీపంలో ఆమనగల్లు షాద్ నగర్ ప్రధాన రహదారి వద్ద కల్వర్టు సామర్థ్యం పెంచాలని రైతులు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు నిధులు లేవని బీటీ రోడ్డు వేయడంతో వరద నీరు వెళ్లే దారి లేక రోడ్డుపై నుండి ప్రవహిస్తుండటమే కాకుండా సమీపంలోని పొలాల్లోకి వర్షపు నీరు చేరుతుంది. అంతే కాకుండా బీటీ రోడ్డు కోతకు గురయ్యే అవకాశం ఉందని, లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లు వేసే సమయంలో అధికారులు కనీస

..మిగతా | 2 | లో





## అమలుకు నోచుకోని నో బ్యాగ్ డే

### విద్యాశాఖ ఆదేశాలు బేకాతర్

**షాద్ నగర్-విశాలభారతి:**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఆ రోజున విద్యార్థులు బ్యాగ్ తీసుకురాకుండానే పాఠశాలలకు వస్తారన్నమాట. మ్యూజియం, చారిత్రక కట్టడాలు, గ్రామ పంచాయతీల సందర్శన వంటి అవుట్ డోర్ యాక్టివిటీస్‌తోపాటు మోడల్ అసెంబ్లీ, మోడల్ ఎన్నికలు వంటి ఇండోర్ కార్యకలాపాల వరకు ప్రతి నెలా నాలుగో శనివారం పాఠశాలల్లో నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులపై ఒత్తిడి, బ్యాగుల భారాన్ని తగ్గించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా పాఠశాల విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరం నుంచి

..మిగతా | 2 | లో



## కానుకుంటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

2



## ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- లక్డారంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ
- ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

2

# అమలుకు నోచుకోని నో బ్యాగ్ డే

**మొదటిపేజీ తరువాయి**

నియమ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంతో రోడ్డు వేయడంతో ప్రజాధనం వృధా అవుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.నీటి ప్రవాహం అధికంగా వచ్చే దగ్గర కల్వర్టు నిర్మించాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అవేమి పట్టించుకోకుండా అవసరం లేని చోట కల్వర్టు నిర్మించినట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయని ఇప్పటికైనా కల్వర్టు సామర్థ్యాన్ని పెంచి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు. అన్ని పాఠశాలల్లో ప్రతినెలా నాలుగో శనివారాన్ని బ్యాగ్‌లెస్ డేగా అమలు చేస్తోంది. అంతేకాకుండా బండెడు పుస్తకాలు మోయడం వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్న మరో కారణం కూడా నిపుణులు చెబుతున్నారు. ఆ రోజు విద్యార్థులు పుస్తకాలు తీసుకెళ్లకుండా పాఠశాలలకు వెళ్లాలి. అక్కడ వారికి నచ్చిన పనుల్లో భాగస్వామ్యం కావచ్చు.

**28 రకాల కార్యక్రమాలు.**

ఇలా ఏడాదిలో ప్రతినెల నాలుగో శనివారం అంటే మొత్తం10 రోజులు పుస్తకాల సంచి లేకుండా విద్యార్థులకు పాఠశాలకు వచ్చేలా చూడాలని విద్యాశాఖ గతంలోనే ఆదేశాలు ఇచ్చింది. దీనిని ఏవిధంగా అమలు చేయాలనే విషయం ఎస్సీఈఆర్టీ ప్రత్యేక బుక్‌లెట్ సైతం ముద్రించి విడుదల చేసింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా 28 రకాల కార్యకలాపాలను సూచించారు. వీటిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, క్రీడలు, నృత్యాలు, చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీల నిర్వహణ, నీతికథలు, శాస్త్రసాంకేతిక అభివృద్ధి, ఆటలు, క్షేత్రస్థాయి పర్యటనలు, చిత్రలేఖనం, కథల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చారిత్రక ప్రదేశాలు, పంచాయతీ కార్యాలయాల సందర్శన, మ్యూజియం, విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు, కృతిమ మేధ, నమూనా అసెంబ్లీ, నమూనా ఎన్నికలు, తెలుగుఆంగ్లంహిందీలో కథలు చెప్పడం, మిమిక్రీ వంటి సృజనాత్మకతను వెలికితీసే పలు కార్యక్రమాలను పొందుపరిచారు.

**ఆచరణకు నోచుకోని 'నో బ్యాగ్ డే'**

చాలా ప్రభుత్వ బడుల్లో ఈ విధానం అమలు చేయడం లేదు. సాధారణ రోజుల మాదిరిగానే పిల్లలు నాలుగో శనివారం పుస్తకాల సంచులతో బడికెళ్లున్న దృశ్యాలు కంట పడుతున్నాయి. పాఠశాల విద్యార్థులు పుస్తకాల బ్యాగులతో వెళుతున్నారు. నోబ్యాగ్ డే అమలుకు ప్రయత్నిస్తే తల్లిదండ్రులు బడి మాన్పించి ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని, విద్యార్థులు పుస్తకాల బ్యాగులతో స్కూల్‌కి వచ్చినా ఆటపాటల్లో ఎక్కువ సమయం గడిపేలా చూస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. దీనిపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించకపోవడమే ప్రధాన కారణమని తెలుస్తుంది.

# 'కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేతరి దర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ తుర్కయంజాల్‌లో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలను సన్నద్ధం చేస్తామన్నారు. తనకు తనపై నమ్మకంతో పార్టీ పదవి అప్పగించిన మల్‌రెడ్డి రంగారెడ్డికి, మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మకు, వైస్ చైర్ పర్సన్ హరితాధన్‌రాజ్‌గౌడ్‌కు, టి.పీసీసీ కార్యదర్శి కాకుమాను సునీల్‌కి, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్యకు, కో ఆప్షన్ సభ్యులు కుతూబ్ అలీకి, గుండా లింగమయ్య, కొత్తకుర్మకుమార్, గుండా నర్సింహ, తిరుమలేశ్, మహేష్, రాజేశ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



**'ప్రధాన కార్యదర్శిగా ఓర్సు శ్రీనివాస్'**

కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ఓర్సు శ్రీనివాస్‌ను నియమించారు. శ్రీనివాస్‌కు మల్‌రెడ్డి రంగారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తనకు పార్టీ పదవీ బాధ్యతలు అప్పగించిన మల్ రెడ్డి రంగారెడ్డికి, టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్‌కి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డికి, సీనియర్ నాయకులు గుండ్లపల్లి దన్‌రాజ్‌కి, సామ భీం రెడ్డికి, కౌన్సిలర్లు ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడాపోటీలు

**షాద్‌నగర్‌విశాలభారతి:** ఈనెల 4నుంచి జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ జోనల్ సెక్రటరీ రాజశేఖర్, ఇంచార్జి ఎంఈఓ మనోహర్ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ వున్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఉదయం 10గంటలనుండి వాలీబాల్ పోటీలు ప్రారంభం అవుతాయన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన టీంలు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

# ధీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ



**పటాన్ చెరువిశాలభారతి:** ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ మాణిక్ రెడ్డి, ఎంపిటిసి శైలజ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.







# కానుకుంటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

- **అమ్మవారికి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పూజలు**
- **ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు**

**పటాన్ చెరువిశాలభారతి:** శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు ఉత్సవాల్లో హాజరైంది కొచ్చిన కాటా సుధాకర్ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఎంపీటీసీలు గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేణుక, గ్రామ అధ్యక్షుడు అంజద్, మైపాల్ రెడ్డి, అజర్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, పోచయ్య, శంకరయ్య, యాదయ్య, సుధాకర్, రమేష్, భాస్కర్, ప్రేమ్ కుమార్, నర్సింగ్ రావు, టి రాజు, స్వామి,చిన్న, ఎల్ రాజు, బాబు, నవీన్, సందీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాది శివకుమార్ ను ఎన్ కౌంటర్ చేయాలి

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్‌విశాలభారతి:** హైదరాబాద్ నగరంలోని ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలానికి చెందిన సంఘవి, ఆమె తమ్ముడు పృధ్వి గౌడ్ లపై రామంతపూర్ కు చెందిన ప్రేమోన్మాది శివకుమార్ ఆదివారం అత్యంత పాశవికంగా కత్తితో దాడి చేసి పృథ్వీ గౌడ్ ను చంపడం హేయకరమైన చర్య అని వెంటనే ప్రేమోన్మాది శివకుమార్ ను ఎన్కౌంటర్ చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రేమోన్మాది శివ కుమార్ సంఘవితో పాటు ఆమె సోదరుడిపై కత్తితో దాడికి పాల్పడ్డాడని తీవ్రగాయాలతో తమ్ముడు మృతి చెందగా,అక్క ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నదని ఈ సంఘటన తెలుసుకున్న వారికి రక్తం మరిగిపోతుందని అన్నారు. గొప్ప చదువుల



కోసం పట్నం పంపితే కొంతమంది ప్రేమ పేరుతో అమాయక ఆడపిల్లలను మోసం చేసి బెదిరించి ఏదో రకంగా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితుడిని స్థానికులు గదిలో బంధించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు.నగరంలోని ఎల్‌బీనగర్‌లో సంఘవి, ఆమె సోదరుడు పృథ్వి ఉంటున్నారని వారు తమ నియోజకవర్గానికి చెందిన వారని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో ఈ వ్యవహారం చూసి దిగ్భ్రాంతికి గురైనట్టు చెప్పారు. తీవ్ర గాయాలతో బయటకు వచ్చిన ఇద్దరిని చుట్టుపక్కల వారు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించారని ఆ తర్వాత నిందితున్ని ఇంట్లోనే బంధించారని సదరు నిందితుడిని శివకుమార్‌గా గుర్తించారని అతని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని అతని ప్రభుత్వం ఎన్కౌంటర్ చేసి చంపాలని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం కోసం అండగా నిలబడతామని అన్నారు. ఆడపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడే మృగాలను ప్రభుత్వమే ఉరిశిక్ష వేసి చంపాలని లేదా పట్టపగలే ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
సోమవారం,
04 సెప్టెంబర్ 2023
హైదరాబాద్





# సొంత నిధులతో సంత్ శ్రీ సేవాలాల్, భవానీ మాత దేవాలయాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్ పూర్ లో దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజా

**పటాన్ చెరువిశాలభారతి** : పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భవాని మాత దేవాలయాలను సొంత నిధులతో నిర్మాణం చేపడుతూ తన దైవభక్తిని చాటుకుంటున్నారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. తాజాగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో గోశాల ఎదురుగా నిర్మించ తలపెట్టిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భవాని మాత దేవాలయాల నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారాల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పరమత సహనానికి పెద్ద పీట వేస్తూ అన్ని మతాల దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం అధ్యక్షుడు రాథోడ్, గౌరవ అధ్యక్షుడు మోహన్ సింగ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# వైభవంగా కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో పునర్నిర్మించిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో భక్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా శనివారం యంత్ర ప్రతిష్ట, విగ్ర ప్రతిష్ట కలాన్యాసము, అష్ట మంగళ దర్శనం, పండిత సత్కారం, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మకర్త కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు మూడు రోజులపాటు అన్నదానం చేశారు.భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా ధర్మకర్త శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ్ళ విఠల్,దుర్గయ్య,శేఖర్,ప్రమోద్ గౌడ్,గోపి,ప్రకాష్ గౌడ్,హరీష్ గౌడ్, సునీల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల్లో మెరుగైన వసతుల కల్పన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. కోటి 20 లక్షల సొంత నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మల్లికార్జున హిల్స్, బ్యాంక్ కాలనీ, వంధనపురి కాలనీలలో కోటి 20 లక్షల రూపాయల సొంత నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇటీవల పటాన్చెరు బహిరంగ సభలో ప్రకటించిన 25 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి వీర్లపల్లి శంకర్ ఆర్థిక సాయం

**షాద్ నగర్విశాలభారతి:** ఫరూక్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు.వెంకటేష్ మరణించిన విషయం తెలుసుకొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వారికి 10వేల ఆర్థిక సహాయంను అందించాడు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,సుదర్శన్, బుచ్చయ్య,ప్రవీణ్ రాజ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర వృత్తిదారులను ప్రభుత్వం గుర్తించాలి

**తుర్కయంజాల్, విశాలభారతి:** వడ్డెర వృత్తిదారులకు గుట్టలు,క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని ఆదివారం తుర్కయాంజాల్ పరిధిలో వడ్డెర ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్ర. పాండు ఆధ్వర్యంలో వడ్డెర సంఘం ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ వారు మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వారి బతుకులు మాత్రం మారలేదని అన్నారు వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని సమాజానికి దూరంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్న ఇప్పటికి కూడా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేదన్నారు అంతే కాకుండా వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్గ్రేషియా కూడా చెల్లించడం లేదని కాబట్టి వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూములు ఇవ్వడం డిమాండ్ చేశారు అంతేకాకుండా రేషన్ కార్డులు పింఛన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఈఎండి లేకుండా 30% ప్రభుత్వ పనుల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోవడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు గండికోట సత్యం, మున్సిపాలిటీ నాయకులు నర్ర శ్రీధర్, వేముల మల్లేష్, వరికుప్పల అంజి,వరికుప్పల శ్రీను, ఓర్పు శ్రీను, ఓర్పు వెంకన్న, వేముల. వాసు, ఇరుగదిండ్ల. సైదులు, వరికుప్పల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి:** సామాజిక సేవలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని లయన్స్ క్లబ్ లో ఎంఎన్ఆర్ హాస్పిటల్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించడంతో పాటు, దురాలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, శీనయ్య, ఖయ్యూం మతీన్, రాజన్ సింగ్, షకీల్, ఇమ్రాన్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
సోమవారం,
04 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# పేదల భూముల్లో పాగా వేయాలని కుట్ర

- ఉప్పరపల్లి గ్రామస్తుల ఆందోళన
- రోడ్డుపై బైఠాయించి, ధర్నా చేసి నిరసన



**మేడ్చల్, విశాల భారతి :** ఉప్పరపల్లి గ్రామంలో గ్రామస్తులకు కేటాయించిన పట్టాలను గ్రామస్తులకు కాకుండా బయట వ్యక్తులు వచ్చి ఇక్కడ గుడిసెలు వేస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎందుకు అడ్డుకుంటలేరని గ్రామస్తులు ప్రశ్నించారు. ఆదివారం వారు రోడ్డుపై ధర్నాకు దిగారు. బయటి వ్యక్తులకు ఏ నాయకుడి అండదండలు లేకుండా ఇంత పెద్ద ఎత్తున గుడిసెలు వేసే దమ్ము ఎవరికీ ఉండదన్నారు. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న ఈ స్థలం విలువ కోట్లల్లో ఉండడంతోనే ఎలాగైనా హస్తగతం చేసుకోవాలని రాజకీయ నాయకులు ప్లాన్ వేశారన్నారు.

బయటి వ్యక్తులు గ్రామస్తులపై దాడి చేస్తూ నిలబడడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు విలువ లేదా? ఉండటానికి ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా ఇక్కడ ఇల్లు నిర్మించుకుంటే పేదవారు అని కూడా చూడకుండా మా ఇంటిని కూల్చివేశారు ఉప్పరపల్లి గ్రామం మంత్రి మల్లారెడ్డి కి ఓట్లు వేయలేదా ఎందుకు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు మాపై ఏం మాత్రం కనికరం లేకుండా పోలీసుల బందోబస్తు పెట్టి మమ్మల్ని అడ్డుకుంటున్న అధికారులు ఎవ్వరు కూడా మాకు మేలు చేసే విధంగా నడవటం లేదు. అందుకే మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డిని అడ్డుకున్నాం. ఇప్పటికి అయినా మాకు న్యాయం జరగకపోతే మేము ఎందాకైనా పోవడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.
మా గ్రామస్తులకు ఒక న్యాయం బయటి వాళ్లకు ఒక న్యాయమా అనుకుంటూ గ్రామస్తులు కోపాదిక్తులై విచక్షణను కోల్పోయి తెలంగాణలో ముఖ్యమంత్రి పరిపాలన చాలా దారుణాతి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహానికి గురవుతున్నారు. అంతేకాకుండా సీఎం డౌన్ డౌన్ మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.



# 10న బీసీల సింహ గర్జన.. మణిమంజరి సాగర్

**తార్నాక,విశాల భారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాలనే నినాదంతో ఈ నెల 10న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే బీసీల సింహ గర్జనకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ క్వార్టర్స్ లో ఆదివారం మహిళా సంక్షేమ సంఘం ముఖ్య నాయకురాళ్ల బీసీల సింహగర్జన సన్నహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 10న జరిగే బీసీల సింహగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం మణిమంజరి మాట్లాడుతూ అరవై శాతం ఉన్న బీసీలు,చట్ట సభల్లో ఇరవై శాతం ఉండటం బాధాకరమన్నారు. పది శాతం లేని వాళ్లు పాలకులాగా ఉంటున్నారని,నాటి నుండి నేటి వరకు బీసీలకు న్యాయం దక్కకుండా.. అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మహిళలకు అతి తక్కువ సీట్లు ఇవ్వడం చూస్తుంటే మహిళలపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలిసిపోయిందన్నారు. మహిళల వాటా కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న కవిత రాష్ట్రంలో రాజకీయ అవకాశాలపై పోరాటం ఎందుకు చేయరని ప్రశ్నించారు. బీసీలకు సామాజిక న్యాయం రావాలన్న, సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కాలన్నా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రతి పార్టీ అరవై సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తారకేశ్వరి, సుజాత, పద్మశ్రీ, శైలజ, దేవిక, విజయలక్ష్మి, రేణుక, రజిని వనజ ,పద్మ ,మీనా ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.





- మేడి హరికృష్ణ

# సదరం స్లాట్ బుకింగ్ దరఖాస్తులను పెంచాలి

**చిట్యాల విశాలభారతి:** వికలాంగుల సదరం సర్టిఫికెట్స్ కొరకు దరఖాస్తు చేసుకునే స్లాట్స్ ని పెంచాలని జిల్లా యువజన సంఘల సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది వికలాంగులు ప్రతినెల ఒక్కో మీసేవ కేంద్రాల చుట్టూ పదుల సంఖ్యలో క్యూ లైన్లల్లో గంటల తరబడి వేచి ఉన్న ఒక్కో మీసేవ కేంద్రాల్లో కేవలం రెండు, మూడు దరఖాస్తులు మాత్రమే స్లాట్ బుక్ అవుతున్నాయి.దాంతో వికలాంగులు ప్రతినెల మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. వికలాంగుల పక్షాన ప్రభుత్వం పెద్ద మనస్సు తో స్లాట్ బుకింగ్ లను మరింత ఎక్కువగా పెంచాలని,అలాగే రెన్యూవల్స్ చేసుకునే దరఖాస్తులను కూడా పెంచాలని, దరఖాస్తుదారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయం ద్వారా కేవలం ఒక రోజు ముందు మాత్రమే సమాచారం ఇవ్వడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.




# రాజకీయ పార్టీలకు బహుజనులు నాయకులవ్వాలి

**మేడ్చల్ జిల్లాలో ధర్మ సమాజ్ పార్టీ రౌండ్ టేబుల్ మీటింగ్**

**హైదరాబాద్, విశాల భారతి:** మేడ్చల్ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్
గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లో 7శాతం లేని అగ్రకులాలు 7 రాజకీయ పార్టీలకు నాయకత్వం వహించడం ఏమిటని? అన్ని రాజకీయ పార్టీలాల్లో 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల చేతిలో నాయకత్వం పెట్టాలని డిమాండ్ చేస్తు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా కన్వీనర్ రాజ్ కమల్ మహారాజ్ మరియు వివిధ మండలాల కోఆర్డినేటర్లు వివిధ సంఘాల నాయకులు నాయకురాలు శోభ మహారాణి,సతీష్ , పద్మశాలి సంఘ సభ్యులు శ్యామ్, మౌలాలి మాల సంఘ సభ్యులు సైదుల్ ,మల్లేష్, శ్రీరాములు, శ్రీనివాస్,శ్రీధర్, గణేష్, శివకృష్ణ,వివేక్, మహేష్, శివ, మదన్, నవీన్ ,శ్రీనివాస్ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘సన్ బ్యాడ్మింటన్ అకాడమి’ ప్రారంభం



**మేడిపల్లి , విశాల భారతి:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 26 వ డివిజన్ లో ‘సన్ బ్యాడ్మింటన్ అకాడమీ ’ ని ఆదివారం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ , దర్గా దయాకర్ రెడ్డి , చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి బీఆర్ఎస్కార్పొరేషన్ అధ్యక్షుడు స్థానిక కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి . బీఆర్ఎస్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, బండి సతీష్ గౌడ్, మరియ బిఆర్ఎస్ నాయకులు సన్ బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపకులు ఉదయ్ కుమార్, సాగర్, నాగరాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

తార్నాక,విశాల భారతి: ప్రముఖ హీరో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుడు చల్లా రామస్వామి మనుమడు చల్లా పిఎస్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం లాలాపేటలోని ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ఆంజనేయ శర్మ చిన్న పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేసి పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రముఖ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, ముందు ముందు అనేక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ, ప్రణవి ప్రియ, హేమాప్రియ, చెర్రీ, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# లేగదూడలపై కుక్కల దాడి

**మూడు లేగదూడలు మృతి.**



**షాద్ నగర్విశాలభారతి:** లేగదూడలపై కుక్కలు దాడిచేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కేశంపేట మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన అబ్బి రవికుమార్ కు చెందిన కొట్టంలో ఉన్న లేగదూడలపై కుక్కలు గుంపుగా వచ్చి దాడి చేశాయి. కుక్కల దాడిలో మూడు లేగదూడలు మృతిచెందాయి. మూగజీవాలు మృతి చెందడంతో ఆవులు పాలు ఇవ్వవని దీనితో లక్షలు పోసి ఆవులు తెచ్చిన తాము ఆర్థికంగా నష్ట పోవాల్సివస్తున్నదని రైతు అబ్బి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నివారణకు గ్రామపంచాయతీ పాలకవర్గంతోపాటు, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.